ప్రశ్న: ఒకడు తప్పక హిందువుగా జన్మించాలని, క్రైస్తవ్యమునకు మారిన విధంగా హిందూత్వమునకు " మారలేరు "అని నేను వినియున్నాను. విముక్తిని సూచించే హిందూ ఆచారములైన రాజయోగ మరియు హఠయోగ సమకాలీన పాశ్చాత్యులచేత ఆచరించబడుచున్నది. హిందూ సిద్ధాంతము ప్రకారము, సమాధిని పొందాలనే నమ్మకంతో ఒక పాశ్చాత్యుడు యోగాను ఆచరించుట వ్యర్థమా? హిందువులు మాత్రమే సమాధిని అనుభవింతురా?

జవాబు: ఈ ప్రశ్నను ఈ విధంగా ఆలోచించెదము: హిందూత్వము ఒక " సభ్యత్వము " కలిగియుండే మతము కాదు. ఇంకొకరీతిగా చెప్పవలెనంటె, వేరే మత వ్యవస్థలకు విరుద్ధముగా, ఎవరునూ సార్వత్రిక ప్రవేశమును చూపించి, ఈ ఆచారముగుండా వెళ్ళితే అతడు ఈ గుంపులో సభ్యుడు అవుతాడని చెప్పలేదు. హిందూత్వము ప్రపంచ దృక్పథాలు, అనేకమైన వివిధ రూపాలలోనున్న నమ్మకములు మరియు ఆచారములు, అనేకమైన స్థాయిలలోనున్న సాంఘిక పరస్పర ప్రభావము కలిగియున్న చాల క్లిష్టమైన మతము. కావున, మీరు హిందూత్వములోనికి " మార్పు " కొరకు చూస్తున్నట్లైతే, ఇటువంటి విషయమును గురించి ఆలోచించుట చాల కష్టతరమైనదిగానుండును. ఉదాహరణకు, ఇస్లాంలోని తేడాలను పోల్చి చూచెదము. ఒకడు, " అల్లా తప్ప వేరే దేవుడు లేడని, మహమ్మదు అల్లాయొక్క దూతయని నేను సాక్ష్యమిచ్చుచున్నాను " అని యదార్థముగా ఈ ఒప్పుకోలును నొక్కి చెప్పినంతకాలము మహమ్మదీయుడౌతాడు. ఈ సమయమునుండి ఒక వ్యక్తి మహమ్మదీయుడు అవుతాడు; మంచి మహమ్మదీయుడో, చెడ్డ మహమ్మదీయుడో నిర్ణయించబడాలి కాని అతడు మహమ్మదీయుడే. దీనికి వ్యతిరేకముగా, హిందూత్వములోనికి ప్రవేశించే మార్గములేదు. ఈ మతముయొక్క స్వభావము ఒక సరళమైన ప్రకటన ద్వారా సాధ్యముకాని అనేకమైన వివిధ స్థాయిలలో వ్యక్తిగతమైన గుర్తింపును డిమాండు చేయును. ఇదియునుకాక, నిజమైన భావార్థములో హిందూత్వము ఒక సామాజిక వ్యవస్థ మరియు ఒక నమ్మకముల మరియు ఆచారముల కూర్పు(కలయిక). సాంప్రదాయరీతిగా హిందువుడుగా ఉండవలెనంటె, కుల వ్యవస్థ మరియు దాని కఠినమైన నియమాలతోకూడిన హిందూ సమాజములో పాలు పొందవలెనని

అర్థము. నమ్మకాలకు సంబంధించినంతవరకు హిందూత్వములోనే చాల విశాలమైన దృక్పథము ఉన్నప్పటికిని,(సంఖ్యా స్కూలులోనున్నట్లు నాస్తికత్వమును కూడ అనుమతించును) బ్రహ్మానిక వ్యవస్థను కాదనడం అంటే నిన్నునీవు హిందూత్వమునుండి వేరుపరచుకొనడమే (ఉదాహరణకు, బౌద్ధ మతము హిందూత్వమునుండి వేరైనపుడు జరిగిన విధంగా). అయినను, హిందూ సాంఘిక వ్యవస్థను నీ క్రియలచేత విడిచిపెట్టగలిగినాగాని, దానిలో చేరుటకు లేక దానిలో నీ స్థానమును అభివృద్ధిచేసికొనుటకు వీలుకాదు. దానినుండి వెళ్ళగొట్టబడిన దళితులవంటివారు దానినుండి వేరైపోరు. ఈ విధంగా మనము సాంప్రదాయక హిందూ సమాజములోనికి ఒక వ్యక్తియొక్క పూర్తి పాలుపంపులను గురించి మాట్లాడేటప్పుడు, దానిలోనికి మారుటకు వీలుకాదు. ఇంత చెప్పినాక, పాశ్చాత్యునివంటి వాడు హిందూత్వముయొక్క ఆచారములను ఎందుకు ఆచరించలేడు అనడానికి మంచి కారణములేదు. ఇది ప్రత్యేకముగా వాస్తవము ఎందుకనగా ఇది జరిగినప్పుడు, పాశ్చాత్యులు వాస్తవానికి హిందూత్వమును దాని విస్తృత భారతీయ రూపములలో తీసికొనరు కాని మీరు చెప్పినట్లు యోగ లేక వేదాంత స్కూళ్ళలో ఒక దానిమీద వారి దృష్టిని కేంద్రీకరించెదరు. ఈ ఆచారముచుట్టు అనేకమైన ప్రశ్నలున్నవి.

1. అది ఇంకను హిందూత్వమేనా? చాల పర్యాయములు పాశ్చాత్యులు హిందూత్వమును ఆచరించవలెనని తీర్మానించుకొన్నప్పుడు, ఏదోవారి స్వంత మతమువలె హిందూత్వమును అనుసరించరు. వారికి నచ్చిన హిందూత్వములోని భాగములను అంగీకరించి, వారికి ఇష్టములేని భాగములను తిరస్కరించుదురు. కావున ముఖ్యమైన పాశ్చాత్యీకరించబడిన ఆధ్యాత్మికతకు, హిందూత్వము కొన్ని హిందూ పదములతో ఒక అస్పష్టమైన రక్షణ కల్పించు నిబంధనగా అవుతుంది.

2. ఇది మార్పేనా? ఖచ్చితముగా చెప్పవలెనంటె, ఎవరైనా ఒక నమ్మకమునుండి తొలగిపోయి మరొకదానికి తిరిగినప్పుడు " మార్పు " జరుగుతుంది. ఒకనికి అప్పటికే కలిగియున్న నమ్మకములకు లేక ఆచారములకు క్రొత్త వాటిని కేవలము చేర్చుట ద్వారా అది అక్షరాల మార్పు అనిపించుకోదు.

3. ఇది యోగాయేనా? మనము ఈ ప్రశ్నను ముఖాముఖిగా ఎదుర్కొనెదము.

పాశ్చాత్య ప్రపంచములో " యోగ "అని ప్రజలను వేధించే విషయంలో ఎక్కువగా ఏమిటంటే గాంభీర్యమైన యోగను ఆచరించే స్త్రీపురుషుల (యోగియోగినులు)చేత హిందూత్వమునకు మరియు లోతైన సిద్ధాంతములకు నటించు బాధకరమైన పరిస్థితి. ఆసనములు (భౌతిక భంగిమలు) మరియు ప్రణయామ (ఊపిరిని అదుపుచేయుట) - పతాంజలి లేక భగవత్ గీత విశదముగా పర్ణించినట్లు నిజమైన యోగలో ఒక చిన్న భాగము మాత్రమే. వారి బరువును అదుపులో పెట్టుకొనుటకు అందమైన ఆలోచనలతో స్త్రీపురుషులు బిగుతైన నైలాన్ వస్త్రములలో తమ్మును తాము సన్నని ఆకారములలో చుట్టుకొనే దృశ్యమునకు " యోగ " అని పేరు పెట్టడం ఒకడు పోషక పదార్థ విలువ అయిన విటమిన్ సి కొరకు క్రైస్తవ సహవాసములో ద్రాక్షరసమును తీసికొనడంవలె అవుతుంది.

4. అది చేయుటకు తగినదేనా? ఇంకను, వారి జీవితకాలమంతయు గడిపి హిందూ సాధన పద్ధతుల ద్వారా అసలైన హిందూ మతముయొక్క లక్ష్యాలను వెంటాడె పాశ్చాత్యులు ఉన్నారనుట కోరదగినది కాదు. ఇదియునుకాక ఆచారసరళిలో యోగకు సంబంధించిన పాఠశాలలు తరచుగా వ్యాప్తిలోనున్న సాంఘిక క్రమమునుండి తమ్మును తాము ప్రత్యేకపరచుకొంటాయి, విదేశాలలో జన్మించి యోగను ఖచ్చితంగా ఆచరించే వారు ఈ లక్ష్యాలను తెలిసికొనుటను అడ్డుకొనేదేదియు హిందూ సిద్ధాంతములలోనే లేదు. అదియునుకాక, సమాధిని గుర్తించే అవ్యక్త పరమానంద స్థితిని వీరిలో చాలమంది అనుభవిస్తున్నారనుటను నేను ప్రశ్నించలేను. అయినను, వారు చెప్పినది, చేసినది - వారు చివరికి ఏదైనా తగినది చేసినట్లైన నేను ఈ ప్రశ్ననుండి వైదొలగలేను. ఇక్కడ సమస్య ఏమిటంటే యోగకు సంబంధించిన విధానములు, వాస్తవిక స్వభావము మరియు మానవ వ్యక్తిని గురించిన అనేకమైన వివాదాస్పదమైన భావనలు కలిగి విస్తృతంగా వ్యాప్తిచెందిన భావయుక్తమైన విధానములలో చిక్కుకుపోయినవి. ఈ అన్వేషణను గురించి ఎవరైనా ఖచ్చితంగా ఉన్నట్లైతే, ఆ వ్యక్తి కేవలము యోగను అనుసరించి ఏదో నిజంగా ప్రశాంతమైనది సంభవించాలని నిరీక్షించడు; ఈ ప్రపంచాన్ని ఒక నిర్దిష్టమైన విధానములో చూచుటకు అతడు తన్నుతాను తప్పక అప్పగించుకోవాలి.

ఇప్పుడు, ఈ ప్రశ్న-జవాబు రూపము(విధానము) యోగలో ఇమిడియున్న

సిద్ధాంతములయొక్క ఎక్కువ పెద్దవైన వివరణలకు వెళ్ళుటకు అనుమతించదు, కావున రెండు ప్రసిద్ధమైనవాటిని నేను చెప్పెదను. పతాంజలియొక్క యోగ సూత్రములు ఆత్మ(పురుష) మరియు పదార్థము(ప్రకృతి) మధ్యగల సంపూర్ణ ద్వంద్వమున్న వాస్తవిక చిత్రమును సమర్థిస్తున్నవి. పతాంజలి యోగయొక్క భావమేమంటే ప్రకృతినుండి పురుష స్వేచ్ఛను పొందుట, వేరే విధంగా చెప్పవలెనంటె, నీ శరీరముతో పాటు అన్ని భౌతిక విషయముల (వస్తువుల)నుండి నీ ఆత్మను దూరపరచుకొనుట. నీవు నమ్మేది ఇదేనా? ఇక్కడ మరల, భగవత్ గీతలో ఇమిడియున్న చిత్రము అనంతమైన పునర్జన్మలు కలిగి మరియు కర్మయొక్క బంధకములలో ఇరుకుకొనిన మానవులందరి గురించినదియే. ఈ గ్రంథములో యోగయొక్క విషయమేమిటంటే నీ ఆత్మలో, మనసులో మరియు శరీరములో ఈ విశ్వానికి ప్రభువైన కృష్ణయొక్క సేవలో నిన్ను నీవు పూర్తిగా సమర్పించుకొనుట. నీవు నమ్మేది ఇదేనా? నేను చెప్పేది ఏమిటంటే నిజమైన యోగను నీవు ఉచితముగా పొందలేవు; అది ఆత్మీయ అనుభవములు మరియు సాధనలకు మాత్రమేకాక కొన్ని చాల సమస్యాత్మకమైన నమ్మకాలకు నిన్నునీవు అప్పగించుకొనుట అనే విలువ చెల్లించుట ద్వారా పొందెదవు.

విషయమేమిటంటే ఒక వ్యక్తికి యోగ నిజంగా సరియైన సమస్యను తీరుస్తుందా లేదా? సముద్రపు అద్దరినున్న మరొక దేశములో నా కొరకు ఐశ్వర్యము వేచియున్నదనుకోండి. ఈ ఐశ్వర్యమును చేచిక్కించుకొనుటకు నేను ఆ దేశములో నివసించులాగున ప్రయాణము చేయుట కొరకు నన్నునేను సిద్ధము చేసికొనుటకు ఆరంభింతును. కావున నేను ఈ దేశపు భాషను నేర్చుకొందును; ఆ దేశ ప్రజల ఆచారములను అలవాటు చేసికొందును; నేను అక్కడికి చేరగానే నా జీవితము కొరకై విస్తృతమైన కార్యకలాపములను ఏర్పాటు చేసికొందును; నేను అప్పుడప్పుడు అక్కడికి చేరియున్నానని నన్ను నేను ఒప్పించుకొందును. కాని నేను నిజంగా అసలు ప్రయాణమే చేయలేదు కావున ఆ ఐశ్వర్యమును పోగొట్టుకొందును. యోగకూడ అనేక విధానములలో ఈ రీతిగా ఉందని నా భయము. అది వ్యక్తిగత మానవులమీద మరియు వారి ఆత్మల అభ్యాసముమీద కేంద్రీకరించబడి ఉంటుంది. ఒక నిర్దిష్టమైన నిర్మాణముమీద ఆధారపడి అది దేవునియెడల భక్తిని కూడ కలిగియున్నది. అయినను, క్రమశిక్షణ కల్గిన ఆత్మ, సమాధి స్థితిని పొందిన ఆత్మకూడ నిత్యత్వములో దాని పాపములన్నిటిచేత

బంధించబడి దేవునినుండి వేరుపరచబడిన ఆత్మయే. యోగయొక్క ఆత్మీయ విషయములు సిలువమీద యేసు క్రీస్తు చేసిన కార్యము వలన మనకొరకు వేచియున్న దేవుని రక్షణ అనే ఐశ్వర్యమునకు ఏ మాత్రమును ఒక వ్యక్తిని సమీపముగా తీసికొని రావు.

హిందూత్వములో " మార్పు "అనే ప్రశ్నను గురించి నీవు ఆలోచించుచుండగా, బైబిలులో బోధించబడిన రీతిగామార్పు కొరకై అవసరమును గూర్చి కూడ నీవు ఆలోచించవలెనని నిన్ను ప్రోత్సహించుచున్నాను.

గెర్హార్డ్ వోల్బర్గ్.